ఆలయాభివృద్ధికి విరాళం


విరాళం అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని పోతిరెడ్డిపల్లి అంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి జీహెచ్ఎంసీ కమిషనర్ భార్య మౌనిక వర్ధన్‌రెడ్డి 5 వేల రూపాయలు విరాళంగా అందజేశారని ఆలయ పురోహితులు తేజ స్వామి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందజేసిన విరాళ డబ్బులతో ఆలయములో ప్రతి శనివారము భక్తాదుల నిమిత్తం అన్నదానము నిర్వహిస్తూ , ఆలయ అభివృద్ధికి వెచ్చిస్తున్నట్టు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం కరడ్‌పల్లి గ్రామానికి చెందిన కలాలి మల్లవ్వ రెండు రోజుల క్రితం మృతిచెందగా, అదే గ్రామానికి చెందిన ముకుంద్ ఆనంద్ రావు కొద్ది రోజుల క్రితం మరణించగా.. బాధిత కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎంపీపీ కొడి రవి, జడ్పీటీసీ రమాదేవి నారాయణ, పార్టీ మండల అధ్యక్షులు వెల్మ రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుల్గం సాయిరెడ్డి, సీడీసీ చెర్మన్ మహేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కపిల్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు రాంరెడ్డి, ఎర్రపహడ్ సర్పంచ్ బొక్క నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.


నర్సింగ్‌పల్లిలోని ఇందూర్ తిరుమలలో ..


బెటాలియన్‌లో భోగి మంటలు

నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమలలో పూజలు

- బెటాలియన్‌లో భోగి వేడుకలు

నవతెలంగాణ-మోపాల్/డిచ్‌పల్లి

మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూర్ తిరుమలలో గోదాదేవి కళ్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా సహకార అధికారి సింహాచలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి దంపతులు, సర్పంచ్ సాయరెడ్డి, ఎంపీటీసీ రాములు, రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, రమేష్, భాస్కర్, లక్ష్మి రాజేశ్వర్, మురళి, అరుణ్, అరవింద్, భూంరెడ్డి, చిన్నయ్య, ఎర్రోళ్ల సాయిలు వేద పండితులు సంపత్ కుమారాచార్యులు, రోహిత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆ తర్వాత గోదా కళ్యాణం సందర్భంగా ఆలయ ఆస్థాన గాయకులు నందిని, ప్రేరణి, విజయ్, ప్రణతి, సాత్విక, వరుణ్, నగ్మ మహేష్ తదితరులు కీర్తనలను ఆలపించారు.

ఏడవ పోలీస్ బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడవ బెటాలియన్‌లోని వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కళ్యాణోత్సవం వైభవోపేతంగా సాగింది. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు కమాండెంట్ సత్య శ్రీనివాస్ రావు దంపతులు వర్ధినిలు అందజేశారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు అన్నదానాన్ని పురస్కరించుకొని కమాండెంట్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు పి.వెంకటేశ్వర్లు, బి.అనిల్‌కుమార్, ఎం.నరేష్, బి.వసంతారావు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులందరికీ భోగి పర్వదినాన శుభాకాంక్షలు తెలిపారు.

'గురు బ్రహ్మ'కు తిలోదకాలు

- ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాష్టీకం
- రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు
- కోటగిరి జెడ్పీ టీచర్‌కు ప్రజాసంఘాలు, పార్టీల మద్దతు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి


ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌కు మద్దతుగా కోటగిరిలో వామపక్ష, దళిత, విద్యార్థి సంఘాల నిరసన (ఫైల్)

వీక్లి రౌండప్

"గురు బ్రహ్మ, గురు విష్ణు
గురు దేవో మహేశ్వరహ
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమ:"

"గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే మహేశ్వరుడు. గురువు సాక్షాత్ పరబ్రహ్మయే, అట్టి గురువునకు నమస్కారము. అజ్ఞానమును నిర్మూలించేవాడే గురువు." గురువు గొప్పతనం గురించి వివరించేందుకు ఈ ఒక్క శ్లోకం చాలు. కానీ జిల్లాలో గురువుకు అవమానం జరిగింది. విద్యాబుద్ధులు నేర్పే పాఠశాల వద్దే ఘోరంగా అవమానించారు. కులం ఆధారంగా, విశ్వాసాల ఆధారంగా ఆ గురువును చిత్రహింసలకు గురి చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ(హెచ్) ప్రకారం శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం పెంపొందించడం భారత పౌరుల ప్రాథమిక విధి. ఆ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడటం, జైశ్రీరాం అనాలంటూ బలవంతం పెట్టడం గమనార్హం. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. సదరు ఉపాధ్యాయుడికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది.

కోటగిరి జెడ్పీ హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్లిఖార్జున్‌కు వ్యతిరేకంగా ఈ నెల మొదటివారంలో హిందూ సంఘాలు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. అప్పటికే బైరి నరేష్ అయ్యప్పపై చేసిన వ్యాఖ్యలతో అయ్యప్ప స్వాములు ఆందోళనలు చేపడుతున్నారు. అయితే ఇదే అదునుగా కొంతమంది ప్రశాంతమైన జిల్లాలో 'దేవుడి' పేర వివాదాలు సృష్టించేందుకు యత్నించడం గమనార్హం. ఎప్పుడో సెప్టెంబర్‌లో గణపతి ఉత్సవాల చందా కోసం స్కూల్‌కు వెళ్లిన సమయంలో సదరు ఉపాధ్యాయుడు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి వివాదం సృష్టించేయత్నం చేశారు. ఎప్పుడో సెప్టెంబర్‌లో దేవుళ్లకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తే ఆ సమయంలోనే ఆ వ్యాఖ్యలపై నిరసన చేయడం, ఖండించడం ప్రజాస్వామిక చర్య. కానీ అవేవీ చేయకుండా రాష్ట్రంలో నెలకొన్న ఓ వివాదాన్ని ఆసరాగా చేసుకుని నాలుగు నెలల తరువాత మరో వివాదం సృష్టించాలని యత్నించడం విడ్డూరం.

గణపతి ఉత్సవాలకు చందా రాయాలని అడగడం, అందుకు ఉపాధ్యాయుడు నిరాకరించడంతో ఈ వివాదం చేలరేగింది. కేవలం ఒకరిద్దరు వ్యక్తులు ఒక ఉపాధ్యాయుడిపై పెంచుకున్న కక్షకు మతం ముసుగు తొడిగి, హిందూమతం జొప్పించి వివాదం సృష్టించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టి కొంతమందిని పోగేసి వివాదం చేయాలనుకుని భావించినప్పటికీ.. అసలు వాస్తవం ముందుకు వచ్చింది. ఉపాధ్యాయునికి మద్దతుగా నిలిచిన కేవీపీఎస్, సీఐటీయూ ఈ అంశాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చడంలో కీలకంగా వ్యవహరించాయి. దీంతో జిల్లాలో ఏం జరిగిందో అందరికీ తెలిసే అవకాశం దొరికింది. దళిత సంఘాలు సైతం పోరులో ముందు నిలిచాయి. ఇక భావప్రకటన స్వేచ్ఛను పరిరక్షించాలని కోరుతూ స్వేచ్ఛ జేఏసీ సైతం చలో నిజామాబాద్‌కు పిలుపునిచ్చి.. కలెక్టర్‌కు, సీపీకి, విద్యాశాఖాధికారులకు ఈ అంశంపై నివేదించారు.

ఈ ఘటన తరువాత జెడ్పీ హైస్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయుడు ప్రాథమికంగా నిర్వహించిన విచారణలోనూ మల్లిఖార్జున్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను సైతం విచారించినట్టు తెలిసింది. ఇక జిల్లా విద్యాశాఖాధికారులు చేపట్టిన సర్వే నివేదిక ప్రస్తుతం జిల్లా కలెక్టర్ వద్ద ఉన్నట్టు తెలిసింది.

కార్మిక నాయకుడికి అశ్రునివాళి

- సాయిలు భౌతికకాయానికి నివాళి అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు


నివాళి అర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించి గుండెపోటుతో మృతిచెందిన సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు ఓటర్‌కార్ సాయిలు అంత్యక్రియలు అశ్రునివాళి మధ్య శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు సాయిలు భౌతికకాయానికి నివాళి అర్పించారు. సీఐటీయూ నాయకులుగా ఎన్నో ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని సాయిలు సేవలను గుర్తు చేసుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్.. పాడెమోశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్దివెంకట్‌రాములు, గంగాధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరప్ప, వెంకటేష్, మల్యాల గోవర్ధన్, మజ్దూర్ సభ యూనియన్ నాయకులు రవిశంకర్ గౌడ్, కుమారస్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొని సాయిలు భౌతిక కాయానికి నివాళులర్పించారు. కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి

- నూతన పెన్షన్‌లు మంజూరు చేయాలి
- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేశ్‌గొండ


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు సురేశ్‌గొండ

నవతెలంగాణ-బిచ్కుంద


రెక్కాడితే గాని డొక్కాడని బీడీ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేశ్‌గొండ డిమాండ్ చేశారు. బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలో బీడీ కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గంలోని బీడీ కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు, డబులు బెడ్ రూమ్ లు ఇవ్వాలని ఎమ్మెల్యేను విన్నవించగా.. అర్హులైన వారందరికీ తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. పీఎఫ్ ఉన్న కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా.. వారికి ఇప్పటి వరకు పెన్షన్ మంజూరు కాలేదని, వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనంతరం పుల్కల్ గ్రామ బీడీ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా ఎం. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎస్. రూప, ఉపాధ్యక్షురాలిగా టి. పోచమని, సహాయ కార్యదర్శి కె. కవిత, తోపాటు కె. గోవిందమ్మా, డి. లక్ష్మి, కె. గోదావరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఇండస్ట్రియల్, గ్రీన్‌జోన్లను తొలగిస్తాం

- లేదంటే మా పదవులకు రాజీనామా చేస్తాం
- రైతులకు అండగా కామారెడ్డి మున్సిపల్‌లో తీర్మానం చేస్తాం
- రైతులతో మున్సిపల్ పాలక వర్గ ప్రతినిధులు, కౌన్సిలర్ల, బీఆర్ఎస్ నేతల సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్


రైతులతో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందు ప్రియ, కౌన్సిలర్‌లు

కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ విషయంలో ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావద్దని కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్‌లు సూచించారు.. పంట భూముల్లో రెండు పంటలు పండే గ్రామాల్లో ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్‌ను తొలగింపజేస్తామని, లేకుంటే తమ పదవులకు రాజీనామా చేస్తామని స్పష్టంచేశారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో పాత రాజంపేట్, లింగాపూర్, అడ్లూర్, టేక్రీయాల్ ప్రాంతలో రైతులతో వేర్వేరుగా శనివారం సమావేశం అయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిట్టూ వేణుగోపాల్ రావ్ మాట్లాడారు. 'గత కొన్ని రోజులుగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే రైతులు ఇచ్చిన వినతి పత్రాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని రైతులకు మద్దతుగా తీర్మానం చేస్తాం. ప్రభుత్వ విఫ్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రైతులకు అండగా నిలుస్తామని తెలిపారని, ఇప్పటికి కూడా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. పంట భూముల్లో రెండు పంటలు పండే గ్రామాల్లో ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్ ఏర్పాటు చేయబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో మున్సిపల్ తీర్మానం సైతం రైతులకు మద్దతుగా చేస్తామన్నారు.

రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ విషయంలో రైతులకు మద్దతుగా ఉండే విధంగా మున్సిపల్ కమిషనర్‌కు అందించాల్సిన తన లెటర్ ప్యాడ్ పై సంతకం చేసి వీడిసి ప్రతినిధులకు మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాపూర్ గ్రామ రైతులకు అందించారు. రైతులు పండించే భూముల్లో ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్ లేకుండా చూస్తామని ఇప్పటికే ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వెల్లడించిన విధంగా రైతుల సలహాలు, సూచనలు తీసుకొని ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లింగాపూర్ నుంచి దేవునిపల్లి మీదుగా కామారెడ్డి చేరువు వరకు గల 100 ఫీట్లు, లింగాపూర్ నుంచి వెళ్లే 80 ఫీట్ల వరకు ప్రతిపాదిత రోడ్ల విషయంలో రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తొలగించే విధంగా మున్సిపల్ తీర్మానం చేయనున్నట్టు తెలిపారు. అన్నీ గ్రామాల్లో రైతులతో మాట్లాడి అపోహలు తొలగించడంతో పాటు ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లు తొలగించనున్నట్టు తెలిపారు. ఇల్చిపూర్, అడ్లూర్, టేక్రియాల్, పరిధిలోని పంట భూముల్లో ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎం కే ముజీబొద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్ (లింగాపూర్ – బీజేపీ), సుగుణ (లింగాపూర్), కృష్ణాజి రావ్, కాసర్ల స్వామీ(దేవునిపల్లి), శంకర్ రావు(టెక్రీయాల్) గడ్డమీది రాణి మహేష్ (అడ్లూర్) బీఆర్ఎస్ నాయకులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, రాంరెడ్డి, శానుర్, నర్సరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని ముగ్గులు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో నూతన మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని గత 60 రోజుల నుండి రైతులు పోరాటం చేస్తున్న విషయం తెలిసింది. రైతులు సంక్రాంతి పండుగకు ఒక రోజు ముందు భోగి పండుగ రోజున మాస్టర్ ప్లాన్ ద్వారా భూములు కోల్పోతున్న రైతులు వారి ఇంటి ముందు రంగురంగులతో మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని, రైతు లేనిది రాజ్యం లేదు అని రంగోలి వేశారు. విలీన ఏడు గ్రామాలలో రైతులు వారి ఇంటి ముందు ముగ్గులు వేసి నిరసన తెలిపారు.




రైతే రాజు, మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలంటూ ముగ్గులు

దేవుడి మనిషిని చేస్తానని టోకరా

- మహిళ నుంచి నగలు దోచుకెళ్లిన గుర్తుతెలియని మహిళ
- సాలురలో వెలుగుజూసిన ఘటన

నవతెలంగాణ-బోధన్

నీకు మహిమలిచ్చే 'గురు' దేవుడి మనిషిగా మారుస్తానని చెప్పి మహిళ వద్ద నుంచి నగలు దోచుకెళ్లిన ఉదాంతం శనివారం సాలుర మండల కేంద్రంలో వెలుగుజూసింది. సాలూరలోని ఎస్సీ కాలనీకి చెందిన బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సదరు మహిళ రుద్రూర్ నుంచి బస్సులో ప్రయాణిస్తుండగా అదే బస్సులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని మహిళ మాటలు కలిపి బోధన్ వరకు వచ్చింది. తర్వాత కలుస్తానని ఫోన్ నెంబరు తీసుకొని వెళ్లిపోయింది. మహారాష్ట్రకు వెళ్తున్నానని, వచ్చి కలుస్తా అని శనివారం ఉదయం నిందితురాలు ఫోన్ చేయడంతో సరే అని చెప్పింది. సాలూరలో బస్సు దిగిన ఆమె.. బాధిత మహిళను కల్లుబట్టికి తీసుకెళ్లి తల నుంచి చేయి తిప్పి మాటరాకుండా చేసి తన ఇంటికి తీసుకెళ్లిందని తెలిపింది. ఇంట్లో తనను దేవుడి మనిషిని చేస్తానని చెప్పి ఒంటిపై పసుపు పూసిందని, ఆ తర్వాత తనను స్నానం చేయమని చెప్పి పంపి, ఇంట్లోని కొత్త చీరలు, 40 తులాల వెండి, 2 తులాల బంగారం తీసుకుని వెళ్లిపోయిం దని వాపోయింది. అనంతరం స్థానికులు గమనించి తన వద్దకు రావడంతో జరిగిన విషయం చెప్పి, తాను మోసపోయినట్లు గ్రహించి బాధిత మహిళ వాపోయింది. దేవుడి పేరుతో నగలు కాజేసిన మహిళ రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామానికి చెందిందని బాధితురాలు తెలిపింది. బాధితురాలు బోధన్ రూరల్ పోలీసులకు ఆశ్రయించడంతో వారు ఈ ఘటనపై విచారణ చేపడుతున్నారు.



ఇదే కాలనీలో గత కొన్ని నెలల క్రితం ఓ వ్యక్తి డబ్బులు రెట్టింపు చేస్తానని చెప్పి మరో నిరుపేద కుటుంబం నుంచి 70 వేల రూపాయలు తీసుకుని పరారయినట్లు సమాచారం. నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా జనం మూఢ విశ్వాసాన్ని నమ్మి మోసపోతున్న సంఘటనలు పలుచోట్ల వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలపై కళా బృందాల ద్వారా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నివాసపు ఇల్లు దగ్ధం

- 5 లక్షల ఆస్తినష్టం
- లబోదిబోమంటున్న బాధితులు


దగ్ధమైన ఇల్లు

నవతెలంగాణ-సిరికొండ

తెల్లవారితే ఆనందంగా భోగి పండుగ చేసుకోవాల్సిన ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. వారు నివాసం ఉంటున్న ఇల్లుకు నిప్పు అంటుకొని కండ్ల ముందు అగ్నినికి ఆహుతి కావడంతో, ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సిరికొండ మండలం ముషీర్‌నగర్ గ్రామంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలలోకి వెళితే అగ్ని ప్రమాదంలో దేవుడు కాడి కిష్టయ్యకు చెందిన నివాసపు ఇల్లు దగ్ధం కావడంతో ఆ ఇంట్లో భోగి పండుగ సంబరాలకు బదులు అర్థనాదాలు అలుముకున్నాయి.

అగ్ని ప్రమాదం పై పలు అనుమానాలు..

అర్ధరాత్రి వేళ అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దేవుడి కిష్టయ్యకు దళితబంధు పథకం కింద ట్రాక్టర్ అందజేశారు. దానికి సంబంధించిన ఆయిల్, ఇతర సామాగ్రి ఆ ఇంట్లో భద్రపరిచారు. అనుకోకుండా విద్యుత్ ప్రమాదమా లేక, గిట్టని వారు ఇంటికి నిప్పంటించారా అనే సందేహం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. విచారణ చేపడితే వాస్తవాలు వెలుగుజూసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఘనంగా భోగి వేడుకలు


సదాశివనగర్‌లోని 14వ వార్డులో భోగి మంటలు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో బీసీ కాలనీ 14 వ వార్డులో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి పండుగ రోజు అని అందుకనే ప్రతి ఇంటి ముందు చలి మంటలు వేసి చలికాచుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్టు తెలిపారు. బగ నే పదం నుంచి భోగి వచ్చినట్టు చెప్పారు. బగ అంటే వేడి లేదా మంట తెల్లవారుజామునే నుంచి పాత కట్టెలు, ఆవు పిడకలు ఇంటిలో పాత వస్తువులను ఒక దగ్గరికి చేసి మంటని వేశారు. భోగి మంటలు పూర్తి కావడంతోనే భోగి నీళ్లతో స్నానాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల బోయిన సంజీవులు, పోలబోయిన సాయి కృష్ణ, బత్తుల సంజీవ్, వేముల సాయి, రాజు, పోలబోయిన గంగామణి, నిమ్మల బోయిన నరసవ్వ, భాను, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ల వద్ద పతంగులు ఎగురవేయొద్దు

నవతెలంగాణ-జుక్కల్

ట్రాన్స్ ఫార్మర్‌లు, విద్యుత్ వైర్లు ఉన్న చోట గాలి పటాలు ఎగురవేయొద్దని జుక్కల్ ట్రాన్స్‌కో ఏఈ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తున్నప్పుడు పెద్దలు, తల్లిదండ్రులు వారి ఉద్ద ఉండి ఎగురవేయించాలని, వైర్ల మధ్య గాలిపటాలు చిక్కుకుంటే ప్రమాదాలు జరిగే ఆస్కార ఉందని, కావున జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఖాళీ ప్రదేశంలో గాలిపటాలు ఎగురవేసుకోవాలని సూచించారు.

27వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-బోధన్

బోధన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 27వ రోజుకు చేరాయి. ఈ రిలే నిరాహార దీక్షలలో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్, అన్వర్ అలీ, జమీర్ కూర్చున్నారు. ఈ దీక్షలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా ఫాయాజ్ ఉద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగారెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు సీహెచ్.వి.హనుమంతరావు, అర్జున్ రండర్, గంగారెడ్డి, ఈశ్వర్, టి.శంకర్, భానోత్ రమేష్, ధర్మయ్య, ప్రకాష్, అడ్లూరి శ్రీనివాస్, అజయ్, శేఖర్, గిరిధర్‌రాజ్, కోటేశ్వర్‌రావు, ఖైసర్, న్యాయవాదుల గుమస్తాల అధ్యక్షులు ఏకెల్లి గంగాధర్, న్యాయవాదుల గుమస్తాలు శ్రీనివాస్, కేశవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-ముప్కాల్

మండల ప్రజలకు మకర సంక్రాంతిని పురస్కరించుకుని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ సామ పద్మ వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కోఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల రాజారెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు జోషి వెంకట్‌రాజ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగంపేట్ ముత్తెన్న, రెంజర్ల, వేంపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు కె.గంగాధర్, జక్క రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తదితరులు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా భోగి పండుగ

- పలుచోట్ల ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరుల బృందం

జిల్లా వ్యాప్తంగా భోగి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించి.. బహుమతులు అందజేశారు. అలాగే భోగి సందర్భంగా మహిళలు, యువతులు తమ వాకిళ్లలో వేసిన ముగ్గులు ఆకర్షించాయి. ఇక పిల్లలు పెద్దలు తేడా లేకుండా పతంగులను ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు.

బోధన్ : బోధన్ పట్టణంలోని రుద్రగేటెడ్ కమ్యూనిటీ, ఆచన్‌పల్లి వాసులు భోగి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహికంగా భోగి మంటలు వేశారు. మహిళలకు ముగ్గులపోటీలు, పిల్లలకు గాలిపటాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం ఒకరికొకరు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో శివనాగేశ్వరరావు, నగేష్‌బాబు, రవికుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునగౌడ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ : భోగి మంటలు..



నిజామాబాద్‌సిటీ : బహుమతులతో విజేతలు

బెల్లాల్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు..

సంక్రాంతి పండగను పురస్కరించుకుని బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామపంచాయతీ వద్ద మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మాజీ సర్పంచ్ బుర్రి లత జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహించినట్టు సర్పంచ్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు సర్పంచ్ రాజు బహుమతులు అందించారు. కార్యక్రమంలో బుర్రి లక్ష్మణ్, వార్డ్ సభ్యులు లలిత, సంభాని లక్ష్మి, నీలకంఠం గౌడ్, శ్రీనివాస్, రాజేందర్, లక్ష్మణ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హాసకొత్తూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు..

కమ్మర్‌పల్లి : మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహా దేవస్వామి ఆలయంలో ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, ఆడపిల్లలు పెద్దఎత్తున పాల్గొని అందమైన రంగురంగుల ముగ్గులు వేశారు. పోటీలలో మొదటి బహుమతి ఆర్.వనిత, రెండవ బహుమతి మాధవి, మూడవ బహుమతి దివ్య గెలుపొందారు. విజేతలకు సర్పంచ్ ఏనుగు పద్మారాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు లౌడ్య వసంత్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గంగారాం, కార్యదర్శి లక్ష్మీ నారాయణ, క్యాషియర్ రమేష్, భూషణ్, వెంకటేశం, గ్రామప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

నందీశ్వర యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

భీంగల్ : పట్టణ కేంద్రంలోని నందిగల్లిలో నందీశ్వర యూత్ ఆధ్వర్యంలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. పలువురు మహిళలు, విద్యార్థినీలు హాజరై ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమ లత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ మూతలత, యూత్ సభ్యులు గంగస్వామి, బాలయ్య, గంగస్వామి, శ్రీనివాస్, హరీష్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయంగా ముగ్గుల పోటీలు..

నిజామాబాద్ సిటీ : సాంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టేలా ఆలయ కమిటీ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని 20వ డివిజన్ కార్పొరేటర్ న్యాలం రాజు అన్నారు. శనివారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలో రత్నాలకల్లం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఒడ్డిపు ప్రభాకర్, సెక్రెటరీ రామ్‌పురం సురేష్, కోశాధికారి యెండల సంతోష్, సభ్యులు మిట్టు, బండారీ చిన్న అబ్బయ్య, కొట్టూరి శ్రీనివాస్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి మండలంలో..



భీంగల్ : చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న యూత్‌సభ్యులు

పేకాటస్థావరంపై దాడి

- రూ.24500 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఒకటవ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాటాడుతున్నారన్న సమాచారంతో ఒకటవ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ విజయ్ బాబు తన సిబ్బందితో పేకాటస్థావరంపై దాడి నిర్వహించారు. వివరాలిలా ఉన్నాయి.. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ బాబు ఆయన సిబ్బంది కలిసి హుటాహుటిన రైల్వే స్టేషన్ రోడ్ సమీపంలో గల హెూమియోకేర్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ గల కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్ నందు దాడి చేయగా అక్కడ పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6సెల్‌ఫోన్లు, రూ.24,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడిన వారిపై కేసు నమోదు చేశారు. కే కృష్ణ, కే విజయ్‌కుమార్‌రెడ్డి, కంఠల్వార్ రాజేశ్వర్, నల్ల శశాంక్‌రెడ్డి, శ్రీనివాస్, వెండి వెంకటరమణ, పల్లెర్ల అంజయ్య, గౌరవార్తు సాయికుమార్‌ను కోర్టుకు తరలించారు.

ప్రముఖ చరిత్రకారులు సిద్ధ సాయిరెడ్డి మృతి

నవతెలంగాణ-బోధన్



నిజామాబాద్ జిల్లా చరిత్రకారులు, చరిత్ర పరిశోధకుడు సిద్ధ సాయరెడ్డి శనివారం వేకువజామున ఆయన స్వగ్రామం లంగ్డాపూర్ గ్రామంలో మృతి చెందారు. ఆయన నిజామాబాద్ జిల్లా చరిత్రను వెలికితీసి పుస్తకం రచించడానికి ఎంతో శ్రమించినట్టు ఆయన సన్నిహితులు చెప్తుంటారు. ఆయన 'నిజామాబాదు జిల్లా చారిత్రక వైభవం' పేరుతో పుస్తకంగా ముద్రించారు. అంతేకాకుండా ఆయన కామారెడ్డిలోని జీవీఎస్ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా చాలా రోజులపాటు విధులు నిర్వహించినట్టు ఆయన స్నేహితులు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోనూ చరిత్ర-సంస్కృతి సబ్జెక్టును బోధించారు. ఇటీవలే కామారెడ్డి జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకం కోసం కామారెడ్డి జిల్లా చరిత్ర గురించి ఒక వ్యాసం రాశారు. ఆయన రచించిన బోధన్ చరిత్ర పుస్తకాన్ని తెలంగాణ ప్రభుత్వం అచ్చు వేయించింది. ఆయన మృతిపట్ల సాహిత్యకారులు సంతాపం వ్యక్తం చేశారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్యసమాజ్ నవీపేట్ శాఖ ఆధ్వర్యంలో యజ్ఞ హెూమం చేసి నిరుపేదలకు దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యజ్ఞం వలన కలిగే లాభాలు సమాజ హితంపై యజ్ఞం ప్రభావం గురించి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కరిపే మల్లేష్, ఎంపీటీసీ రాధ, ముద్వ నాగేశ్వర్‌రావు, ఆర్యసమాజ సభ్యులు గంజి సాయన్న, వసంత్, రాము, శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు లోకం నర్సయ్య, సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు వడ్డే రవి, యంఎస్‌పీ నాయకులు ఆకారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు

- గెలుపొందిన వారికి బహుమతులు




విజేతలకు బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని అంకాపూర్ గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో 2 రోజుల పాటు కబడ్డీ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని కబడ్డీ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ కళాకారుడు కోకిల నాగరాజ్ పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహించారు. శనివారం రాత్రి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషోర్ రెడ్డి, క్యాషియర్ గంగారెడ్డి, ఖాదర్ రాజేందర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

స్కౌట్ అండ్ గైడ్స్ జాతీయస్థాయి జంబోరిలో సత్యశోధక్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

నవతెలంగాణ-సిరికొండ

రాజస్థాన్ రాష్ట్రం పాలి జిల్లాలో జరిగిన స్కౌట్స్, గైడ్స్ 18వ జాతీయ జంబోరిలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తమ గ్రేడ్ (ఏ) సాధించారని ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తరపున పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఆర్.సంజన, యం.వైష్ణవి, టి.సింధు, ఆర్.రచన, పి.యశ్వంత్, హుజెబుల్ సలాం, కె.నవీన్ కలర్ పార్టీ, మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యం, స్కిలోరమ, క్యాంప్ క్రాఫ్ట్, అడ్వంచర్ ఆక్టివిటీస్ సహసకృత్యాలలో తమ నైపుణ్యత ప్రదర్శించి, ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారని తెలిపారు. రాష్ట్రం తరపున కలర్ పార్టీకి ఎంపికైన పాఠశాల విద్యార్థుల బృందం, జాతీయస్థాయిలో బెస్ట్ త్రీకి ఎంపికవడం విశేషమన్నారు. జంబోరిలో పాల్గొన్న విద్యార్థులను స్కౌట్స్, గైడ్స్ రాష్ట్ర కార్యనిర్వాహక శిక్షణ కమిషనర్ జి.పరమేశ్వర్ అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ సమన్వయ కార్యదర్శి ఎర్రోళ్ల లింగం, రాష్ట్ర ప్రతినిధి కాయిత సాల్మన్, పాఠశాల గైడ్ కెప్టెన్ యస్.వనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాపు పాత సంఘం అధ్యక్షులుగా గాండ్ల సంతోష్



ఎన్నికైన వారికి స్వీటు తినిపిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నందిపేట్

మండల కేంద్రంలో (బలగం) మున్నూరు కాపు పంత సంగం నూతన అధ్యక్షులుగా గాండ్ల సంతోష్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు ప్రజల కోసం అన్నివేళలా అందుబాటులో ఉండి వారి పక్షాన నిలబడతానన్నారు. సంఘం అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నడుకుడ సంజీవ్, దుబాయ్ శీను, మంద మైపాల్, దేవరెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పతంగులు పంపిణీ



పతంగులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఛత్రపతి ఫర్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలువురు పిల్లలకు పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు అరుణ్ కుమార్, కిరణ్ మాట్లాడుతూ మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పిల్లలకు తమవంతు ప్రయత్నంగా ఈ కార్యక్రమం చేపడుతున్నటు తెలిపారు. కార్యక్రమంలో ఛత్రపతి ఫర్ సేవా ట్రస్టు సభ్యులు అరుణ్ కుమార్, తరుణ్, ప్రశాంత్, సోహెల్, కిరణ్, లక్కీ, సాయి, గోపి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

జంబి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జంబీ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప సేవా సమితి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి మెట్లపూజ, అభిషేకం యజ్ఞం శనివారం నిర్వహించారు. మకర సంక్రాతి సందర్భంగా శబరిమలలో జ్యోతి దర్శనం సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యలతో సుఖంగా ఉండాలని వెంకన్న, నర్సింగరావు పూజారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట జలంధర్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్, గొర్త దేవేందర్, ఇరుపాజీ గంగాధర్‌గౌడ్, గురుస్వామి, శ్రీహరి, జనార్ధన్‌గౌడ్, కౌటక విజయ్, ధనపల్ శివచరణ్, నర్సారెడ్డి, ఒడ్డెన్న, నందు, ప్రసాద్, గుడి గోపి తదితరులు పాల్గొన్నారు.

టీచర్ మల్లికార్జున్‌పై దాడి అమానుషం

- హెచ్‌ఆర్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు

నవతెలంగాణ-ఆర్మూర్

టీచర్ మల్లికార్జున్‌పై దాడి అమానుషమని హెచ్‌ఆర్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు అన్నారు. శనివారం పట్టణంలోని యాల్ల రాములు మెమోరియల్ హాల్లో సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, డీఎస్‌పీ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బి.సూర్యశివాజీ (న్యూ డెమోక్రసీ నాయకులు) అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. గురువును గౌరవంగా భావించే భారతదేశంలో దానికి ప్రతినిధులం అని చెప్పే హిందుత్వ మూకలు శాస్త్రీయ దృక్పథం పెంచుటకు కృషి చేస్తున్న మల్లికార్జున్ టీచర్‌పై దాడి చేయడం అవమానకరం అన్నారు. కావున దాడి చేసిన వారిపై చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. శాస్త్రీయ అవగాహన అభివృద్ధి చేయడం, హేతుబద్ధ ఆలోచనను, సంస్కరణను అభివృద్ధి చేయడం ప్రతి భారతీయుడి విధి అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(హెచ్) ఘోషిస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆదేశించిన విధిని మల్లికార్జున్ సక్రమంగా నిర్వహించడం నేరమెలా అవుతుందని మతోన్మాద మూకలను ఆయన ప్రశ్నించారు. ఇలాంటి సందర్భంలో మతోన్మాద భావాజాలం వ్యతిరేకించే ప్రగతిశీల శక్తులు, అభ్యుదయవాదులు ఏకం కావాలని, ఐక్య ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ జిల్లా నాయకులు డాక్టర్ పోచన్న మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై దాడికి పాల్పడడం తప్పు అని వారిపై చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాధికారులను ఆయన డిమాండ్ చేశారు. చట్టబద్ధ నిబంధనలను ఉల్లంఘించి, టీజర్ మల్లికార్జున్‌ను అవమానించి, దాడి చేయడం అమానుషమని పోచన్న అన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఈ సదస్సులో సీపీఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మహిపాల్ ప్రసంగించారు. న్యూడెమోక్రసీ నాయకులు ఖాజా మొయినుద్దీన్, ఎస్ రవి, వి.బాలయ్య, సీపీఐ నాయకులు రహీమ్, గోపి, డీఎస్పీ నాయకులు సుమన్, రాజేశ్వర్, పీడీఎస్‌యూ ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద మందులతో రోగాలు మాయం

నవతెలంగాణ-ఎడపల్లి

ఆయుర్వేద వైద్యంతో అనేక సమస్యలు, రోగాలు సమూలంగా నయమవుతాయని ఆయుష్ వైద్యులు తెలిపారు. వంటింట్లో ఉన్న వస్తువులు, మన చుట్టూ ఉన్న మూలిక చెట్లతో అనేక రోగాలు నయమవుతాయని ఆయుర్వేద వైద్యులు, సిబ్బంది పేర్కొన్నారు. ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం కోసం శుక్రవారం ఆయుష్ విభాగం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ.. ప్రతి ఇంట్లో వంటగదిలో లభించే దినుసుల ఉపయోగాలు, పరిసర ప్రాంతాల్లో ఉండే మొక్కల గురించి వాటి విశిష్టత, లాభాలను ప్రజలకు వివరించారు. ఈ ఆయుర్వేద వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ శిబిరంలో పాల్గొనాలని కోరారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులైన అర్షమొలలు, పక్షవాతం, చర్మవ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులపై ఆయుర్వేద వైద్యంలో ఎలా నివారించవచ్చో ప్రజలకు వివరించామన్నారు. బీపీ షుగర్, అలెర్జీ, ఆస్తమా, దగ్గు, చిన్న పిల్లల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ పురుషోత్తం, ఆస్పత్రి పాలనాధికారి రాములు, అటెండర్ రమేష్, ఏఎన్ఎం స్వప్న తదితరులున్నారు.



సర్వే చేపడుతున్న బృందం

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సామాజిక కార్యకర్త పులిసాగర్ జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మోహన్ సూచనల మేరకు నిత్యావసరాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పులిసాగర్ మాట్లాడుతూ.. గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ మోహన్‌కు నిరుపేదగా ఉన్న విషయం చెప్పడంతో దానిలో భాగంగానే తన వంతుగా నిత్యావసరాల వస్తువులను కొనుగోలు చేసి ఆ కుటుంబానికి అందజేసినట్టు పులి సాగర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సర్పంచ్ జి.నరేష్, నాయకులు బోడ్డు రవి తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న కార్యకర్త

ఆదినాథ స్వామి దేవాలయంలో భోగి మంటలు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో ధనుర్మాస సందర్భంగా ఆదినాథ స్వామి దేవాలయములో భోగి మంటల కార్యక్రమం నిర్వహించినట్టు పూజారి వేణు తెలిపారు. అధినేత స్వామికి అభిషేకం, అర్చన, ఓడి బియ్యం, తీర్థగోష్టి, ప్రసాద వితరణ, మహా ఆశీర్వచనమును వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు నారాయణరెడ్డి మృతి



నవతెలంగాణ-భిక్కనూర్

తెలంగాణ ఉద్యమకారుడు బెంజారపు నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. నారాయణరెడ్డి తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలలో పాల్గొని ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఎలాంటి పదవులు ఆశించకుండా మండలంలో ఉద్యమానికి ఊపిరి పోశారు. కాగా నారాయణరెడ్డి కుమారుడు దేశ సేవ కోసం ఆర్మీలో పనిచేస్తున్నారు. నారాయణరెడ్డి మృతి పట్ల ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్, పట్టణ సర్పంచ్ తునికి వేణు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ

నవతెలంగాణ-భిక్కనూర్

మండల బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్లను శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య సర్కిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, నేరాల నివారణకు పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆనంద్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహన చారి, రామేశ్వర్ పల్లి గ్రామ అధ్యక్షులు పొన్నాల రంజిత్ కుమార్, తిప్పాపూర్ గ్రామ అధ్యక్షులు కొండ సాయిలు, కార్యవర్గ సభ్యులు గొడుగు మల్లేష్ యాదవ్, కీర్తి మహేష్, ఓరుగంటి శ్రీకాంత్, తేలు రాజా, స్వామి, కేతు బాలరాజు, ఉపాధ్యక్షులు పనస నరసింహులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపంలో ఉన్న గాలిపటాలను విక్రయించవద్దు



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

జాతీయ జెండా రూపంలో ఉన్న గాలిపటాలను సంక్రాంతి పండుగ సందర్భంగా విక్రయించవద్దని, దుకాణ యజమానులకు ఏబీవీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏబీవీపీ నాయకులు గంధం సంజయ్ మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా బిక్నూర్ మండల కేంద్రంలో కొన్ని దుకాణాలలో జాతీయ జెండాల పోలిన గాలిపటాలను విక్రయిస్తున్నారని, సంబంధిత దుకాణ యజమానులు వాటిని విక్రయించవద్దని, జాతీయ జెండా గాలిపటాలను ఎగరవేయడం వల్ల జాతీయ జెండాకు అవమానం జరుగుతుందని, దుకాణదారులు గమనించి ఎవరు కూడా అలాంటి గాలిపటాలను విక్రయించకూడదన్నారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు సమీర్ ఖాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవి రంగా నాయక్ కల్యాణ మహోత్సవ వేడుకలు



మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-దోమకొండ/భిక్కనూర్

దోమకొండ మండల కేంద్రంలోని శనివారం శ్రీ లక్ష్మి నారాయణ దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగా నాయక్ కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, సర్పంచ్ అంజలి మాట్లాడుతూ పురాతమైనటువంటి ఆలయ విశిష్టత గురించి తెలియజేస్తూ మరి ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటూ ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసిన విప్ గంప గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, ఆలయ అధ్యక్షులు లింగ రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామ శివారులో ఉన్న తిరుమలయ్య ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని ఇసన్నపల్లి గ్రామ సర్పంచ్ గుడిసె రాములు దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండలంలోని సిర్పూర్ తండా శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం తెలియడంతో మోపాల్ ఎస్సై మహేష్, సిబ్బంది పేకాట స్థావరంపై శనివారం మెరుపుదాడి చేశారు. మొత్తం ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పేక ముక్కలు, రూ.20,250 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సాంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించిన అర్బన్ బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని గాజుల్‌పేట్‌లో గల పెద్దరామ మందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచా రెడ్డి ప్రవళిక, 28వ డివిజన్ కార్పొరేటర్ ఇల్లెందుల మమతా ప్రభాకర్, ఎడ్ల బాలు, బిజెపి నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ ,పుట్టా వీరేందర్, బద్దంకిషన్, పోలీస్ శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు మృతి

- వేర్వేరు చోట్ల ఘటనలు
- పండుగ పూట విషాదం



హృషికేష్‌గౌడ్(ఫైల్)



ధ్వంసమైన బైక్



ఇర్ఫాన్ మృతదేహం

నవతెలంగాణ-డిచ్‌పల్లి/బోధన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. ఈ ఘటన డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై సుద్దపల్లి సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ కచ్చుకాయల గణేశ్ వివరాల ప్రకారం.. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆర్మూర్ మండల కేంద్రంలోని మామిడిపల్లికు చెందిన హృషికేష్ గౌడ్(22) తన స్నేహితులైన ఖిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన నల్ల అఖిలేష్ (22), ఘన్‌పూర్‌కు చెందిన ధీరజ్‌ను కలిసేందుకు శుక్రవారం వచ్చాడు. అనంతరం అఖిలేష్, ధీరజ్ కలిసి హృషికేశ్ గౌడ్‌ను ఆర్మూర్ దింపేందుకు బైక్‌పై ముగ్గురు కలిసి వెళ్లారు. డిచ్‌పల్లి నుంచి ఆర్మూర్ వైపు వెళ్తుండగా.. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలిస్తుండగా హృషికేశ్‌గౌడ్ మార్గమధ్యలో మృతిచెందాడు. నల్ల అఖిలేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతిచెందాడు. ఈ ప్రమాదానికి కారణమైన డిసిఎం కోసం గాలింపు చేపట్టామని ఎస్ఐ తెలిపారు. కాగా పండుగ వేళ రెండు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బోధన్ : బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి బైపాస్ వద్ద శుక్రవారం రాత్రి బొలేరో వాహనం ఢీకొని షేక్ ఇర్ఫాన్ (20) అనే యువకుడు తలకు తీవ్ర గాయాలపాలై బోధన్ ఆసుపత్రిలో మృతి చెందినట్లు పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. మృతుడు ఆటో నగర్ లో వెల్డింగ్ పని ముగించుకుని రెటజల్ బేస్ లో తన ఇంటికి వస్తున్న క్రమంలో వక్రమార్గంలో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ వచ్చిన బొలేరో వాహనం ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఘటనకు సంబంధించి సీసీ ఫుటేజీలను పరిశీలించగా అది కూరగాయలు తరలించే బొలేరో వాహనంగా గుర్తించినట్లు సీఐ వెల్లడించారు. మృతుని తండ్రి షేక్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కన్న తండ్రి నిర్వాకంతో

కుమారుడి ఆత్మహత్య..?



నవతెలంగాణ-భిక్కనూర్

కన్న తండ్రి కొడుకు పట్ల వ్యవహరించిన తీరుకు కలత చెంది కుమారుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దాత్రిక రామకృష్ణ (32) తన తండ్రి తో కలిసి వర్ధి బీడీ ఖార్ఖానా నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో తండ్రి రమేష్‌తో తన వేతనం గురించి పలుమార్లు అడుగగా, తండ్రి కొడుకుల మధ్య తరచుగా గొడవలు జరిగాయి. కాగా రామకృష్ణ భార్య లహరి సంక్రాంతి పండుగ నిమిత్తం తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిగారింటికి వెళ్లింది. శుక్రవారం రాత్రి మరోసారి జీతం విషయంలో తండ్రి కొడుకుల మధ్య మనస్పర్థలు రావడంతో, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని రామకృష్ణ ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య లహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు



మాట్లాడుతున్న గంగాధర్

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు నిత్యం ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని సంవత్సరాలు గడుస్తున్నా రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులో వడ్డీకి వడ్డీ పెరిగి రైతులపై అధిక భారం పడుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం లక్ష రుణమాఫీ చేయాలని, ఇల్లు లేని పేద వాళ్లందరికీ డబుల్‌బెడ్‌రూమ్‌లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్, బోధన్ డివిజన్ కార్యదర్శి ఎస్కే నసీర, రెంజల్ చిన్నపోశెట్టి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా పలు పోటీలు



బీడీలు చుట్టే పోటీల్లో పాల్గొన్న కార్మికులు



పోటీలో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పుప్పాలపల్లి గ్రామంలో ఆల్‌గోట్ లింగమయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలందరికీ ముగ్గుల పోటీలను, బీడీలు చేసే పోటీలను నిర్వహించినట్టు జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి వాల్‌గోట్ రవీందర్ తెలిపారు. అదేవిధంగా చిన్న పిల్లలకు కూర్చి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ దావుల పోసాని ప్రారంభించారు. ఈ పోటీల్లో దాదాపు 100 మంది పాల్గొన్నారు. అనంతరం మెజీషియన్ రంగనాథ్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ప్రదర్శన నిర్వహించారు. మూఢ నమ్మకాలను విడమర్చి ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ఆడియన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలలో రేగుంట స్నేహ మొదటి బహుమతి, బేకుమల్లే శ్రావణి రెండవ బహుమతి, పల్లికొండ వర్దన గెలుపొందారు. బీడీ చేయుట పోటీలలో బేకుమల్లే సుజాతకు మొదటి, అంకం సుజాతకు రెండవ, చాట్ల రాజమణికి మూడవ బహుమతులు ప్రదానం చేశారు. మ్యూజికల్ చైర్ పెద్దలకు నిర్వహించిన పోటిలలో మొదటి బహుమతి బేకుమల్లే సుహాసిని, రెండవ బహుమతి డి.సంధ్య, మూడవ బహుమతి పల్లికొండ సంధ్య గెలుచుకున్నారు. 12 సంవత్సరాలలోపు వయస్సు గల వారిలో కూర్చీ పోటీలలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు దొడ్లే దనుశ్రీ, డి.సాన్విక, జి.కృష్ణవేణి గెలుచుకున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాక బహుమతులు అందజేసినట్టు జిల్లా పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి వాల్గోట్ రవీందర్ తెలిపారు.

పోటీల్లో గెలుపొందిన వారికి ఆల్గోట్ లింగయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆల్గోట్ రవీందర్, ఆల్గోట్ ప్రభాకర్, ఆల్గోట్ సాయిలు, ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ సంధ్యారాణి, యం.వెంకటి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు, యం.సుధాకర్, ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి, ఆల్గోట్ మోహన్, ఆల్గోట్ శేఖర్, ఆల్గోట్ ప్రసాద్ గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కుమ్మరి గంగాధర్, దావుల పోషన్న, బేకుమల్లే నర్సయ్య కుమ్మరి రాములు పాల్గొన్నారు.



బహుమతి అందజేత..

ప్రణాళిక బద్ధంగా కంటి వెలుగు నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ఈనెల 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రణాళికబద్ధంగా నిర్వహించడానికి సమాయత్తం కావాలని బోధన్ ఎంపీడీవో మధుకర్ అన్నారు. శనివారం బోధన్ మండలం పెగడపల్లి గ్రామ పంచాయతీలో ఆయన వైద్య సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో వైద్య సిబ్బంది గ్రూప్‌ల వారిగా విభజించి స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రజాప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. 18వ తేదీన పెగాడపల్లి, సాలూర గ్రామాలలో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అవగాహన కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జవేరియా సుల్తానా, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ వనజ, పంచాయతీ కార్యదర్శి రేష్మా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత విద్యా, ఉద్యోగాల అవకాశాలపై

విద్యార్థులకు అవగాహనా సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం యూ.ఎస్.ఏ. సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్లు చదివి ఉన్నత విద్యనభ్యసించాలని లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు యూఎస్ఏలో విద్యా.. ఆ తర్వాత ఉద్యోగ అవకాశాలకై అవగాహనా సదస్సును శనివారం నిర్వహించినట్టు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు సతీష్ షాహ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్లోబల్ ఎన్నారై ఫోరం యూఎస్ఏ హాజరై విద్యార్థుల సంశయాలను విపులీకరించి వారికి తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాల కోసం యూఎస్ఏ ఎలావెళ్లాలి, ఎటువంటి యూనివర్సిటీలను ఎంపికచేసుకోవాలి, వీసాలను ఎలా పొందాలి అనే అంశాలపై చర్చించారు. వారికి తగిన సూచనలు తెలియజేశారు. ఉన్నత లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు అమెరికా వెళ్లాలని, కలలను సాకారం చేయటానికి వారికి ఏ విధంగా వెళ్లాలి అనే అంశాల కొరకై గాంధీయన్ సొసైటీ రోటరీ క్లబ్ నుంచి నిజామాబాద్ 2019-20 రోటరీ క్లబ్ దర్శన్ సింగ్ సొఖి కార్యవర్గం ఆధ్వర్యంలో సంయుక్తగా మిషన్ 100ను ప్రారంభించి గత రెండు సంవత్సరాల నుంచి దాదాపు 50 మంది విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేసినట్టు తెలిపారు. ఇకముందు కూడా ఎవరైనా విద్యార్థులు వెళ్లాలనుకునే వారు మిషన్ 100 ద్వారా తగిన సలహాలు. సూచనలు పొంది తమ లక్ష్యాలను చేరుకోవాలని ఈ సదస్సును వినియోగించుకోవాలని కోరారు. సదస్సుకు పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు శ్రీరామ్ సోనీ, ఆకుల అశోక్, అధికారులు జి.రామకృష్ణ, ట్రైనర్ చంద్రశేఖర్, కళాశాల యజమాన్యం అక్షయ్, వీరేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చొక్కయ్య గుట్టపై అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న ప్రజలు

నవతెలంగాణ-భీంగల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని చొక్కయ్య గుట్టపై అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. చుట్టుపక్కల గ్రామల వారు అధిక సంఖ్యలో హజరై మొక్కులు తీర్చుకుని అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ హజరయ్యారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.